ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డి

- హరీశ్‌రావును రాజీనామా చేయాలని అడిగే హక్కు కాంగ్రెస్ నేతలకు లేదు
- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి

కథలాపూర్, జూలై 19: ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి మండిపడ్డారు. కథలాపూర్‌లో శుక్రవారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావును ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని అడిగే హక్కు కాంగ్రెస్ నేతలకు లేదన్నారు. అధికారంలోకి వచ్చాక వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. గత డిసెంబర్ 9న రైతులకు రూ. 2 లక్షల పంట రుణ మాఫీ చేస్తామని ఎన్నికలప్పుడు హామీ ఇచ్చి నెలల తరబడి జాప్యం చేసిందని మండిపడ్డారు. రైతులు విత్తనాలు వేయడం పూర్తయిందని, ఇప్పటికీ రైతు భరోసా డబ్బులు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు చేయని కాంగ్రెస్ పాలకులు మాజీ మంత్రి హరీశ్‌రావును రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఎన్నోసార్లు పదవులకు రాజీనామా చేసిన ఘనత బీఆర్ఎస్ నేతలదని అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు, రూ. 2 లక్షల పంట రుణ మాఫీ త్వరగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ నాయకులు బద్దం మహేందర్‌రెడ్డి, కొత్తపెల్లి శ్రీనివాస్, గడ్డం శేఖర్‌రెడ్డి, పూండ్ర జనార్దన్‌రెడ్డి, సూర్నేని వినోద్‌రావు, పుర్కుటపు గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, జూలై 19: మండలంలోని తాటిపల్లి, రాంపూర్, పోతారం సబ్‌స్టేషన్ల పరిధిలోని రాంపూర్, ఒడ్డెరకాలనీ, ఓగులాపూర్, పోతారం, రాజారాం, తాటిపల్లి, లంబాడీపల్లి గ్రామాలకు శనివారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈలు దయానంద్, శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

జగిత్యాల టవర్ సర్కిల్, జూలై 19: జిల్లా కేంద్రంలోని రాంబజార్, పురాణిపేట, ఎల్‌జీ రామ్ లాడ్జీ ఏరియా, అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్ ఏరియా, కృష్ణానగర్, అరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టాకాసంది, సాయిరాం నగర్, కరీంనగర్ రోడ్డు, గోవింద్‌పల్లి, గణేశ్ టెంపుల్ ఏరియా, బైపాస్ రోడ్డు, శ్రీరాంనగర్, వెంకటాద్రినగర్ ఏరియాలకు శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏడీఈ జవహర్‌లాల్ నాయక్ తెలిపారు. అలాగే, భవానీనగర్, ఎమ్మెల్యే క్వార్టర్స్, కలెక్టర్ రెసిడెన్స్, కరీంనగర్ రోడ్డు, రామాలయం ఏరియా, ధరూర్ క్యాంపు, చర్చి ఏరియా, అయ్యప్ప కాలనీ, బుడగజంగాల కాలనీ, పద్మనాయక బ్యాక్, హైటెక్ కాలనీ, శాంతినగర్, అంతర్గాం రోడ్, గణేశ్ నగర్, వినాయక నగర్‌కు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారి ఎండీ రహీం తెలిపారు.

చెరువా.. స్కూల్ ఆవరణా..

చెరువును తలపిస్తున్న పాఠశాల ఆవరణ

కొడిమ్యాల మండలం పూడూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నీరు నిలిచి చెరువును తలపిస్తున్నది. శుక్రవారం ఉదయం పాఠశాలలోకి వెళ్లడానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంబంధిత అధికారులు స్పందించి వర్షపు నీరు నిలిచి ఉండకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. -కొడిమ్యాల, జూలై 19

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

మొక్క నాటుతున్న జడ్పీ డిప్యూటీ సీఈవో రఘువరణ్

కోరుట్ల, జూలై 19: ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జడ్పీ డిప్యూటీ సీఈవో రఘువరణ్ సూచించారు. శుక్రవారం పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రై డే కార్యక్రమం, ప్రజా పాలన, గృహజ్యోతి సవరణ దరఖాస్తుల ప్రక్రియ, బయోడంప్ యార్డును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ డిప్యూటీ సీఈవో రఘువరణ్ మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రతి ఒక్కరూ వారంలో ఒక రోజు డ్రైడే పాటించాలని పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా పలు వార్డుల్లో మొక్కలు నాటారు. అనంతరం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, ఫ్రైడే డ్రైడేపై మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకుండా, దోమలు వృద్ధి చెందకుండా శుభ్రత చర్యలు పాటించాలని కమిషనర్ తిరుపతి సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరు మహేశ్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

పంట రుణ మాఫీపై అన్నదాతల హర్షం

మెట్‌పల్లి/జగిత్యాల రూరల్/మల్యాల/రాయికల్/కోరుట్ల రూరల్/మెట్‌పల్లి రూరల్, జూలై 19: రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్ష పంట రుణమాఫీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశాయి. రుణ మాఫీ చేసిన రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొమిరెడ్డి విజయ్, ఆజాద్, చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, జెట్టి లింగం, అల్లూరి మహేందర్‌రెడ్డి, షేక్‌మహ్మద్, ఎర్రోల్ల హన్మాండ్లు, జాకీర్, బాపురెడ్డి పాల్గొన్నారు. అలాగే, నర్సింగాపూర్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో పాటు నర్సింగాపూర్, వంజరిపల్లె గ్రామాల రైతులు, నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మల్యాలలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు శనిగరపు తిరుపతి, బట్టు విజయ్, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, ఇమామ్, బోగ రాజలింగం, కొక్కుల నాగభూషణం, యాగండ్ల సుమన్‌గౌడ్, నల్లపు మల్లేశం, రాజు, కొట్టెపల్లి మల్లేశం, ప్రసాద్ పాలాభిషేకం చేశారు. రాయికల్ మండలం మైతాపూర్, కొత్తపేటలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు గోపీ రాజిరెడ్డి, తలారి రాజేశ్, గరిపెల్లి శ్రీనివాస్, బూస గంగమల్లయ్య, అనుమళ్ల సత్యనారాయణ, నెమిళ్ల స్వామిరెడ్డి, శివానంద రెడ్డి, కొల్ల బుచ్చిరెడ్డి, కొల్ల వేణు, సత్యనారాయణ రెడ్డి, వంగ మల్లయ్య, బాబు, ఎల్లయ్య, నారాయణ, గంగారం, పోచయ్య, పెద్ద గంగారాం, అంజన్న తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల మండలం యూసుఫ్‌నగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సురేశ్‌గౌడ్, లింబాద్రి, శ్రీనివాస్, సురేశ్, జబ్బార్, రమేశ్, ధనుంజయ్, లక్ష్మణ్, నాయకులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం వేంపేట గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి అన్నదాతలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్, రాజరెడ్డి, తుమ్మల లింగారెడ్డి, అంజయ్య, రాష్ట్రపతి, జెట్టి లింగం, రైతులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్ : నర్సింగాపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

ప్రభుత్వ వైద్యుల బదిలీ

మెట్‌పల్లి, జూలై 19:మెట్‌పలి సామాజిక వైద్యశాల (సీహెచ్‌సీ)లో పనిచేస్తున్న ముగ్గురు వైద్యులు బదిలీ అయ్యారు. పిల్లల వైద్యుడు రాజేశ్వర్ జగిత్యాల ఏరియా దవాఖానకు, గైనకాలజిస్టు మాధవి కోరుట్ల దవాఖానకు బదిలీ అయ్యారు. జగిత్యాల దవాఖానలో పోస్టింగ్‌తో డిప్యుటేషన్‌పై మెట్‌పల్లి ప్రభుత్వ దవాఖానలో దంత వైద్యుడిగా సాజిద్ అహ్మద్ కొనసాగగా ఆయన డిప్యుటేషన్‌ను రద్దు చేస్తూ పూర్తి స్థాయిలో మెట్‌పల్లి దవాఖానలో కొనసాగేందుకు బదిలీ చేస్తూ వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు దవాఖాన వర్గాలు తెలిపాయి.

తహసీల్దార్‌కు వినతి

కోరుట్ల, జూలై 19: ముదిరాజ్‌లను బీసీ–ఏలో చేర్చాలని పట్టణంలోని తహసీల్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా యువత అధ్యక్షుడు ఉరుమడ్ల చరణ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కిషన్‌కు నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు శంకర్, భూమయ్య, సురేశ్, సంతోష్, సత్తయ్య, లింగమూర్తి, సాగర్, శ్రీనివాస్, సాయాబు, సాయిలు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి

రాయికల్, జూలై 19: ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి ఆదేశించారు. మండలంలోని ఉప్పుమడుగు ప్రాథమికోన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. అలాగే, మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి చేయూత

జ్యోత్స్నకు ల్యాప్‌టాప్ అందజేస్తున్న బీజేపీ నాయకులు

కథలాపూర్, జూలై 19: కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని అంగడి జ్యోత్స్నకు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ చేయూతనందించినట్లు మండల బీజేపీ నాయకులు శుక్రవారం తెలిపారు. జ్యోత్స్న హైదరాబాద్‌లోని సీజీఐటీ కళాశాలలో బీటెక్ సెకండియర్ చదువుతున్నది. తన చదువు కోసం ల్యాప్‌టాప్ అందించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను ఇటీవల కలిసి విన్నవించారు. దీంతో ల్యాప్ టాప్‌ను బీజేపీ నాయకుల ద్వారా బండి సంజయ్‌కుమార్ పంపించారు. బీజేపీ మండల నాయకులు జ్యోత్స్న ఇంటికి వెళ్లి అందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్‌రావు, మల్యాల మారుతి, గంద్ర విజయ్‌రావు, కాసోజి ప్రతాప్, కథలాపూర్ మహేశ్, సాగర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన

మల్యాల, జూలై 19: మండలంలోని రామన్నపేట గ్రామంలో సఖీ కేంద్రం నిర్వాహకుల నేతృత్వంలో మారుతీ సమైక్య సంఘ సభ్యులకు మహిళా సాధికాతరపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీసీ గంగరాజు, సంఘం సభ్యులు లక్ష్మి, కవిత, జెండర్ స్పెషలిస్టు స్వప్న, సాధికారత బృందం సభ్యులు హేమశ్రీ, శారద తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై అవగాహన కల్పిస్తున్న సఖీ కేంద్రం నిర్వాహకులు

విద్యార్థులకు అవగాహన

జగిత్యాల రూరల్, జూలై 19: జగిత్యాలలోని నేతాజీ వొకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బేటీబచావో–బేటీ పడావో పథకం, మహిళలకు సంబంధించిన చట్టాలు, కొత్త చట్టాలు, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ సింగం భాస్కర్, ప్రిన్సిపాల్ గంగాధర్, మహిళా సాధికారత కేంద్రం సభ్యులు అశ్విని, గౌతమి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
OLD AGE HOME
★ ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-AII

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ

విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేస్తున్న శ్రీనివాస్-మంగ దంపతులు

జగిత్యాల రూరల్, జూలై 19: పట్టణంలో సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసం విద్యార్థులకు శుక్రవారం యశస్వీ ఎలక్ట్రానిక్స్ అధినేత కోటగిరి శ్రీనివాస్–మంగ దంపతులు రూ. 40వేల విలువైన యూనిఫామ్ అందజేశారు. కార్యక్రమంలో ఆవాసం సభ్యులు చిత్తారి మధుకర్, ఎన్నమనేని అశోక్ రావు, వెంకటేశ్వర్ రావు, సంపూర్ణచారి, మల్లేశం పాల్గొన్నారు.

బోనం సమర్పించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

నెత్తిన బోనంతో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు దంపతులు

మారుతీనగర్, జూలై 19: మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు–సరోజన దంపతులు ఆషాఢ బోనాన్ని సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

యాదగిరి శేఖర్‌రావుకు ప్రైవేట్ విద్యాసంస్థల మద్దతు

మల్యాల, జూలై 19: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా యాదగిరి శేఖర్‌రావు బరిలో ఉంటే ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో పాటు అందులో పని చేసే ఉపాధ్యాయులు సంపూర్ణ మద్దతు ఇస్తారని ట్రస్మా మండలాధ్యక్షుడు పోకల నరేశ్ పేర్కొన్నారు. మల్యాలలో శుక్రవారం మండల ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు పట్టభద్రుల ఎమ్మెల్సీగా బరిలో ఉండాలని కోరారు. విద్యారంగ సమస్యలు తెలిసిన యాదగిరి శేఖర్‌రావును ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిపి గెలిపించుకుంటామని తీర్మానించారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల యజమానులు ప్రతాప కిషన్‌రావు, బొడ్ల అనిల్, రాజురావు, సుష్మారావు, దయానంద్, మహేశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

కోరుట్ల, జూలై 19: పట్టణంలోని బీమునిదుబ్బ–3 అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్రంలోని చిన్నారుల తల్లులకు పరిసరాల పరిశుభ్రత, కిచెన్ గార్డెన్‌పై అవగాహన కల్పించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఇక్కడ అంగన్‌వాడీ టీచర్ పోతుగంటి పద్మ, ఆర్పీ మాధురి, తదితరులున్నారు.

ప్రతిభావంతురాలికి అభినందన

జగిత్యాల, జూలై 19: జిల్లా కేంద్రానికి చెందిన టీవీ సూర్యం కూతురు శ్రీజ అయిల లండన్ యూనివర్సిటీ ఆఫ్ లెస్ సిస్టర్ నుంచి ఎమ్మెస్సీ ఇంటర్నేషనల్ మేనేజ్‌మెంట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీజ అయిలను కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, రోటరీ క్లబ్ సభ్యులు అభినందించారు.

శాకాంబరీ అమ్మవారికి భక్తుల పూజలు

కోరుట్ల, జూలై 19: పట్టణంలోని వాసవీ మాత ఆలయంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం అమ్మవారు శాకాంబరి అవతారంలో దర్శనమిచ్చారు. ఈసందర్భంగా ఆలయ అర్చకుడు పాలెపు రాముశర్మ వైదిక నిర్వహణలో అమ్మవారిని కూరగాయలతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు అమ్మవారికి సామూహిక కుంకుమార్చన చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

సారంగాపూర్, జూలై 19: కోనాపూర్ గ్రామానికి చెందిన తిరుకోవెల శ్రీనివాస్ గుండెపోటుతో మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు మల్లారెడ్డి, మల్లేశ్, రాజిరెడ్డి, మైపాల్ రెడ్డి, గోపాల కిషన్, తదితరులున్నారు.

ఉపాధ్యాయులకు ఘన సత్కారం

రాయికల్, జూలై 19: మండలంలోని రామాజీపేట్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు వేల్పుల స్వామి యాదవ్, వల్వోజు శ్రీనివాసా చారి, తంగళ్లపెల్లి సతీశ్, అంజుమ్‌బేగంను శాలువాలతో సత్కరించి మెమొంటో, పుష్పగుచ్ఛాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరేందర్, మాజీ సర్పంచులు మోహన్, రవి, ఎస్ఎంసీ చైర్మన్ రమేశ్, ఉపాధ్యాయులు తెనుగు రమేశ్, లక్ష్మీకాంతం, ప్రతాప్ రెడ్డి, మైస శేఖర్, బూసి రమ, జ్యోతి, యశోద, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముకాస జిల్లా అధ్యక్షుడికి సత్కారం

కథలాపూర్, జూలై 19: కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన చెదలు సత్యనారాయణ మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై శుక్రవారం తొలిసారిగా స్వగ్రామానికి రాగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్, నర్సారెడ్డి, గాజ ప్రభాకర్, రమేశ్, వంచె శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరానికి స్పందన

కోరుట్ల, జూలై 19: పట్టణంలోని పద్మశాలీ కులోన్నతి సంఘం భవనంలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గా మహిళా సంఘం ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన వైద్యుల సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. సుమారు 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్స అవసరమైన 60 మందిని రేకుర్తి కంటి దవాఖానకు తరలించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పోతని శ్రీలత, పొలాస గీతారాణి, పోతని ప్రవీణ్‌కుమార్, ఆడెపు కమల, చంద్ర ప్రకాశ్, మధు, డాక్టర్ దిలీప్‌రావు, కిశోర్, ఉషాకిరణ్, సురేశ్ పాల్గొన్నారు.

చెట్ల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

మెట్‌పల్లి రూరల్, జూలై 19: చెట్ల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని డీఎస్పీ ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. వేంపేట గ్రామంలో శుక్రవారం ఆయన వన మహోత్సవంలో భాగంగా గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. డీఎస్పీ మాట్లాడుతూ, వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ చిరంజీవి, మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్, నాయకులు రాజిరెడ్డి, తుమ్మల లింగారెడ్డి, మారంపల్లి రాష్ట్రపతి, జెట్టి లింగం, తదితరులు పాల్గొన్నారు.

నర్సన్న సన్నిధిలో భక్తుల రద్దీ

ధర్మపురి, జూలై 19: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి చేరుకున్న భక్తులు మొదట గోదావరి నదిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు జరిపించుకున్నారు. పూజల అనంతరం ప్రధాన దేవాలయమైన లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో స్వామివారలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

వైకుంఠధామం వద్ద బోర్ సౌకర్యం

పెగడపల్లి, జూలై 19: నర్సింహునిపేటలోని వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం వద్ద నీటి సౌకర్యం కోసం శుక్రవారం బోర్ వేయించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ రూ. లక్ష మంజూరు చేయగా, బోర్ ఏర్పాటు పనులను ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీవో మహేందర్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సంది మల్లారెడ్డి, నాయకులు లచ్చయ్య, మధు, మహేశ్, రాజు, మల్లారెడ్డి, గణేశ్ పాల్గొన్నారు.

సాయి సచ్చరిత పారాయణ సప్తాహ మహా యజ్ఞం

కోరుట్ల, జూలై 19: పట్టణంలోని సాయి రామ దేవాలయంలో వ్యాస గురు పౌర్ణమిని పురస్కరించుకొని సామూహిక సాయి సచ్చరిత పారాయణ సప్తాహ పారాయణ మహా యజ్ఞాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో ఆలయ ఈవో కాంతారెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో డ్రైడే

కోరుట్ల రూరల్, జూలై 19: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. మురుగు కాలువలను శుభ్రం చేయించి, పిచ్చిమొక్కలను తొలగించి, చెత్తాచెదారాన్ని డంప్ యార్డుకు తరలించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

కొడిమ్యాల, జూలై 19: మండలంలోని చెప్యాల, తిప్పాయిపల్లి గ్రామాల్లో శుక్రవారం మొహర్రం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామాల్లో పీరీలను ఊరేగించగా ప్రజలు మొక్కులు చెల్లించుకున్నారు. యువకులు పులి వేషధారణలో సందడి చేశారు.

క్రీడాకారుడికి సత్కారం

హర్షవర్ధన్‌ను సన్మానిస్తున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్టు సభ్యులు

మెట్‌పల్లి, జూలై 19: అండర్–12 రన్నింగ్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన మల్లాపూర్ మండలం చిట్టాపూర్‌కు చెందిన గణపతి హర్షవర్ధన్ రాజును శుక్రవారం మెట్‌పల్లిలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సన్మానించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం అభినందనీయమని ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రాజేశ్, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

- 'నమస్తే' కథనానికి స్పందన

ప్లాట్‌ఫాంపై ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్

మల్యాల, జూలై 19: మల్యాల మండలం సర్వాపూర్‌లోని ఎస్ఎస్–11 ట్రాన్స్‌ఫార్మర్ సోమవారం చెడిపోగా మరొకటి అమర్చకపోవడంతో నీళ్లు లేక వరినారు మడులు ఎండిపోతున్నాయి. ఈ క్రమంలో 'నమస్తే తెలంగాణ'లో శుక్రవారం 'మరమ్మతులు చేస్తారా? మరోటి అమర్చుతారా?' శీర్షికన కథనం ప్రచురితమైంది. విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను సాయంత్రం బిగించారు.

ఘనంగా ఆషాఢ బోనాలు

బోనాల వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

జగిత్యాల, జూలై 19: జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్థానిక రవీంద్ర ప్లేస్కూల్లో ఘనంగా ఆషాఢ బోనాలు నిర్వహించారు. పాఠశాల నుంచి విద్యార్థులు బోనాలతో ర్యాలీగా స్థానిక గాజుల పోచమ్మ ఆలయం వరకు వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, పోతరాజు వేషధారణ ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకుడు సుమన్ రావు, సిద్ధార్థ విద్యా సంస్థల డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరిచరణ్ రావు, రజిత, అజిత, మౌనిక, కిషన్, రాజు, గాజుల పోచమ్మ ఆలయ చైర్మన్ గాజుల రాజేందర్, ఉపాధ్యాయులు, పోషకులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు గౌడసంఘం సభ్యులు వినతి

కథలాపూర్, జూలై 19: భూషణరావుపేట శివారులో తుమ్మల చెరువు శిఖం భూమిలో ఈత చెట్లు నరికి, భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం సభ్యులు శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. తగు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.